క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు సిరిసిల్ల విద్యార్థి


భానుప్రకాష్

సిరిసిల్లటౌన్: జిల్లా ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ క్రీడాకారుడు భానుప్రకాష్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక య్యా డు. మహబూబ్‌న గర్ జిల్లా అడ్డకల్‌లో ఆది వారం నుంచి జరుగుతున్న పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లాడు. కోచ్ ప్రశాంత్, జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి అజ్మీరా రాందాస్ శుభాకాంక్షలు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు


వివరాలు వెల్లడిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. అందులో భాగంగా ఆదివారం పెద్ద రథంకు రంగులు వేసే కార్యక్రమం చేపట్టారు. బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టం గ్రామంలో పుర వీధుల గుండా పెద్ద రథంను ఊరేగిస్తారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేశ్ గౌడ్‌లు తెలిపారు. మాజీ ఆలయ కమిటీ అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు కిషన్, శంకర్, కరుణాకర్, కిరణ్, మనోజ్, అరుణ్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు ప్రదానం

వేములవాడఅర్బన్: పట్టణంలోని ఈశ్వరగారి ముక్తేశ్వరి ఫౌండేషన్, సాంఘిక సామాజిక, సాహితీ సేవాసంస్థ వేములవాడ ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. నంతరం పలువురికి అవార్డులు అందజేశారు.

గాలికుంటు నివారణ టీకాలు

ఇల్లంతకుంట : మండలంలోని జంగారెడ్డిపల్లె తిప్పాపూర్‌లో పశువులకు పశువైద్య సిబ్బంది ఆదివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈనెల 15వరకు కార్యక్ర మం కొనసాగుతుందని పశువైద్య సిబ్బంది తెలిపారు. ఇల్లంతకుంట వెటర్నరీ అసిస్టెంట్ లచ్చయ్య, గోపాలమిత్రలు రాజయ్య, రంజా న్, యేసు రెడ్డి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వేములవాడఅర్బన్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన శిరీష్‌కుమార్ కరీంనగర్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వేములవాడ మండలం ఆరెపల్లి శివారులో బైక్ అదుపుతప్పి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో వేములవాడ పట్టణానికి చెందిన ప్రభాకర్ కరీంనగర్ నుంచి వేములవాడకు బైక్‌పై వెళ్తుండగా శిరీష్ కుమార్‌ను అంబులెన్స్‌లో ఎక్కించడాన్ని చూసి ద్విచక్రవాహనాన్ని రోడ్డు పక్కన పార్క్ చేశాడు. రోడ్డు దాటుతుండగా ప్రభాకర్‌ను కారు ఢీకొట్టడంతో ప్రభాకర్‌కు గాయాలయ్యాయి. చికిత్స ఇద్దరిని 108లో సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కుక్కలదాడిలో ముగ్గురు చిన్నారులకు..

వేములవాడఅర్బన్: పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో వీధి కుక్కలు దాడిలో ముగ్గురు చిన్నారులు గాయాలయ్యా యి. కాలనీకి చెందిన చేని మహర్షి, మామిండ్ల రుత్విక్, రానా అనే చిన్నారులపై కుక్కలు దాడిచేసి గాయపర్చాయి. చికిత్స నిమిత్తం స్థానికులు వారిని వేములవాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పట్టణంలో రోజు వీధికుక్కల బెడద ఎక్కువైందని, మున్సిపల్ అధికారులు పట్టించుకొని వాటి నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రమదానం

బోయినపల్లి: బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే రోడ్డులో స్తంభంపల్లి సాయిబాబా ఆలయ పరిసరాల్లో బీటీ రహదారి చివర వర్షాలకు కోసుకు పోయి కయ్య ఏర్పడింది. ఆదివారం బోయినపల్లికి చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంగిపెల్లి రాజశేఖర్ సొంత ఖర్చులతో స్థానిక యువకులతో కలిసి మొరం పోసి చదును చేశారు. బోయినపల్లి కల్వర్టు మొదట్లో ఏర్పడిన కయ్యను మొరం పోసి పూడ్చారు. గంగిపెల్లి రాజశేఖర్, యువకులు కుమార్, గంగిపెల్లి స్వామి, ప్రదీప్, వాసం శ్రావణ మహేశ్ తదితరులు ఉన్నారు.

యువకుడి రక్తదానం

ఎల్లారెడ్డిపేట: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చల్ల సరోజనకు రక్తం అత్యవసరం కావడంతో మండలానికి చెందిన యువకుడు మారుపాక హరీశ్ రక్తదానం చేశారు. సిరిసిల్ల ఆస్పత్రిలో సదరు మహిళ కాలుకు ఆపరేషన్ జరిగింది. రక్తం అవసరం ఏర్పడడంతో హరీశ్‌ను సంప్రదించగా వెంటనే సిరిసిల్లకు వెళ్లి రక్తదానం చేశాడు.

శిలాఫలకానికే పరిమితం

- మండలకేంద్రంలో 50 పడకల ఆస్పత్రికి ఏడాది క్రితం భూమిపూజ
- ఇంకా ప్రారంభం కాని పనులు
- ఇబ్బందిపడుతున్న మండల ప్రజలు


ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం


గతేడాది ప్రారంభించిన శిలాఫలకం

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి భూమిపూజ చేసి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు వరకు పనులు ప్రారంభంకాకపోవడంతో మండలప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర సమయంలో వైద్యంకోసం కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట, పట్టణాలకు వెళ్లాల్సి వస్తోంది. మండలంలో 33 గ్రామ పంచాయతీల్లో 63 వేలకు పైగా జనాభా ఉంది. మండలకేంద్రంలో 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి గత అక్టోబర్‌లో అప్పటి మంత్రి తన్నీరు హరీశ్‌రావు భూమిపూజ చేశారు. భవన నిర్మాణానికి రూ.17 కోట్ల 50 లక్షలు నిధులు కూడా మంజూరయ్యాయి. కానీ ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభంకాలేదు. దీంతో ఆస్పత్రి ఎప్పుడు నిర్మిస్తారోనని మండల ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు.మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరో గ్యకేంద్ర వైద్యసిబ్బంది పెద్ద లింగాపూర్‌లోని పీహెచ్‌సీ కేంద్రానికి బదిలీ అవుతారని పలువురు తెలుపుతుండగా మండలప్రజలకు వైద్యం ఎలా అందుతుందోనని ఆందోళన చెందుతున్నారు. వైద్యసిబ్బంది బదిలీ కాకముందే మండలకేంద్రంలో ప్రభుత్వఆస్పత్రిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇతర పట్టణాలకు వెళ్తున్నాం



మండల ప్రజలు మెరుగైన వైద్యంకోసం కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట, జిల్లాలకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో దూరభారంతో ఇబ్బందులు పడుతున్నాం. మండలంలో 50 పడకల ఆస్పత్రి పనులు పనులు ప్రారంభమయ్యేలా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపాలి.

– కూనబోయిన బాలరాజు, ఇల్లంతకుంట

ఆస్పత్రి త్వరగా నిర్మించాలి



గర్భిణులు ఇల్లంతకుంట ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరగకపోవడంతో 108 వాహనంలో సిరిసిల్లకు తరలిస్తున్నారు. మండల ప్రజలకు మెరుగైన వైద్యం కోసం 50 పడకల ఆస్పత్రిని త్వరగా నిర్మించాలి. దీంతో పేద ప్రజలకు దూరభారవం తగ్గడంతో పాటు ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

– బెంద్రం తిరుపతిరెడ్డి, నర్సక్కపేట


కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర


కోనరావుపేట: కనగర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్


వీర్నపల్లి : మద్దిమల్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న లక్ష్మణ్ యాదవ్

కోనరావుపేట: కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని సింగిల్‌విండో చైర్మన్ బండ నర్స య్య, వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి అన్నారు. మండలంలోని కనగర్తి, శ్రీరాములపల్లి (మామిడిపల్లి), బావుసాయిపేట, గోవిందరావుపేట తండా, అహ్మద్‌హుస్సేన్ పల్లి (మరిమడ్ల), ఎగ్లాస్‌పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలన్నారు. అలాగే రైస్‌మిల్లులకు అలాట్‌మెంట్ కేటాయించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అనుపాటి బాపురెడ్డి, గంగాధర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మి, డైరెక్టర్లు రంగారెడ్డి, ముత్యాల కిషన్‌రెడ్డి, ఆనందం, నోముల భూపతిరెడ్డి, అనిల్, సీఈవో కేశవులు, కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల, బంజేరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నక్క శ్రీనివాస్, పర్లపల్లి దేవయ్య, గుగులోతు నరహరి, మాలోతి శ్రీరామ్, పెడతనపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీటీ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రవీందర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరిలాల్, తదితరులు పాల్గొన్నారు.



సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



బోయినపల్లి: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా చేపడుతున్న హస్ లిస్టింగ్ సర్వే త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో భీమా జయశీల పేర్కొన్నారు. మండలంలోని తడగొండ, అనంతపల్లి, మల్కాపూర్ తదితర గ్రామాల్లో ఇంటింటి సర్వే తీరును ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గృహాల లిస్టింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట జేపీ గడ్డం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుమలత తదితరులు ఉన్నారు. అంతకు ముందు మండలంలోని విలాసాగర్, వెంకట్రావుపల్లి, నీలోజిపల్లి, నర్సింగాపూర్, వెంకట్రావుపల్లి తదితర గ్రామాల్లో సర్వే తీరును జెడ్పీ సీఈఓ ఎస్ .వినోద్ పరిశీలించారు.

పచ్చదనంతోనే మానవాళి మనుగడ


గూడెంలో అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ముస్తాబాద్: పచ్చదనంతోనే మానవ మనుగడ సాధ్యమని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గూడెం గ్రామంలో ఆదివారం అవగాహన కల్పించారు. భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆట పాటల ద్వారా వివరించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం ద్వారా కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. శీతాకాలంలో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో టీమ్ లీడర్ ఎడ్మల శ్రీధర్‌రెడ్డి, కళాకారులు రామచంద్రం, శ్రీనివాస్, పర్శరాములు, గణేశ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు



బోయినపల్లి: మండలంలోని తడగొండలో చేపడుతున్న పోచమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా నూతన ఆలయంలో ఆదివారం పండితులు సాగర్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా గడప పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు బాలాలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు కల్వకోట అరుంధతి రాజేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తడగొండ గ్రామస్తులు ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సిరిసిల్లటౌన్: కార్మికులందరికి సమాన పనికి సమాన వేతనాలివ్వాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మీస లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని కార్మిక భవనంలో ఆదివారం జరిగిన కార్మికుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మధ్యాహ్న భోజన వర్కర్స్‌కు ప్రభుత్వమే నిత్యావసరాలు అందించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.10వేల వేతనం ఇవ్వాలని కోరారు. వేరేటి లక్ష్మి, రాజవ్వ, జుబేదా, విజయ, బాలరాజు, లక్ష్మణ్, సత్తన్న పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



కోనరావుపేట: మండలంలోని మర్తనపేటలో ఎన్జీవో సంస్థ ప్రేరణ స్వచ్ఛంద ఆధ్వర్యంలో విజయ ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. సిరిసిల్లకు చెందిన వైద్యుడు డాక్టర్ అంజనేయులు, స్వామి సుమారు వందమందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎల్లండి సాయికృష్ణ , అన్నారపు వేణుగోపాల్, వెంగళ శ్రావణ్, బూర సతీశ్, నీలి సంతోష్, రాజురి శ్రీధర్, మాజీ సర్పంచ్ వెన్నమనేని వంశీకృష్ణ రావు, ఐదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


చెక్కు అందిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్‌కుమార్ పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపద సమయంలో సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందన్నారు. నాయకులు నేవూరి వెంకటనర్సింహారెడ్డి, పందిర్ల పర్శరాములు, మీసం రాజం, అజ్జుబాయి, దేవేందర్, శివరామకృష్ణ, పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	01	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	03	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	01	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	02	448
పార్వతీపురం స్పెషల్	02	672
పార్వతీపురం సాధారణ	03	336

- వేములవాడ



చందుర్తి: మండలంలోని లింగంపేట గ్రామ శివారులోని ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన ఉన్న మట్టి భారీ వర్షానికి కొట్టుకుపోయింది. వేములవాడ–కోరుట్ల ప్రధాన రహదారి కావడంతో రోజూ వందలాది మంది వాహనదారులు ప్రమాదపుటంచున రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు పక్కనే పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో దగ్గరకు వచ్చేంత వరకు గుంత కనిపించడం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
శాంతయ్య, ఆర్‌అండ్‌బీ ఇన్‌చార్జి డీఈ, సెల్ నెం: 9440818424

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్ల అర్బన్: ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల హామీతో గద్దెనెక్కిన కాంగ్రెస్ 11 నెలలు గడుస్తున్నా అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. హామీల అమలు కోసం ప్రజల తరఫున పోరాడుతామన్నారు. మట్టి శ్రీనివాస్, కోడం వెంకటేశ్, అనిల్‌గౌడ్, మూడం సాయి, దేవరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రమను దోచుకుంటున్న దళారులు


మాట్లాడుతున్న గుంటి వేణు

సిరిసిల్లటౌన్: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులు తక్కువ ధరకు కొంటూ దోపిడీలకు పాల్పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు పేర్కొన్నారు. సిరిసిల్లలోని పార్టీ ఆఫీసులో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. సరైన సమయంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోడంతోనే దళారులు గ్రామాల్లోకి ప్రవేశించి కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. పంతం రవి, సోమ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్యం కోసం నిర్మించి.. నిర్లక్ష్యంగా వదిలేసి

ముస్తాబాద్: పట్టణంలలోని మురుగునీటిని తరలిచేందుకు అధికారులు ఏడాది క్రితం నిర్మించిన ఇంకుడుగుంతలు వృథాగా ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో లక్ష్యం కోసం ఇంకుడుగుంతలు నిర్మించి అధికారులు చేతులు దులుపుకున్నారు. ముస్తాబాద్ మానేరు కాలువలో మురుగునీరు కలవకుండా నిర్మించిన ఇంకుడుగుంత చెట్లపొదల మధ్య వృథాగా మారింది. ఇంకుడుగుంత పక్క నుంచే మురుగునీరు మానేరు కెనాల్‌లో కలుస్తోంది. మురుగు నీరు వెళ్లేందుకు తట్టెడు మట్టి తీస్తే చాలు ఇంకుడుగుంతలో కలుస్తుంది. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు.

డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపుపై హర్షం



తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థినులు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీ ఏర్పాటుచేసి వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం గురుకుల వి ద్యార్థులకు డైట్, కా స్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం వ్యక్తంచేశారు. కా ర్యక్రమంలో ప్రి న్సిపాల్ శకుంతల, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ బాధ్యుడు మిడిదొడ్డి భాను ఆదివారం హర్షం వ్యక్తంచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వసతి గృహాల విద్యార్థుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంపుపై విద్యార్థులు హర్షంవ్యక్తం చేస్తున్నారన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

బోయినపల్లి: మండలంలోని మర్లపేట గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఆయన వెంట డీసీఎమ్మెస్ డైరెక్టర్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జంగం అంజయ్య, ఏఎంసీ చేర్మెన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి తదితరులు ఉన్నారు.


మహేశ్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సత్యం